కమ్యూనిటీహాల్ పూర్తయ్యేనా..!

- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- రాత్రి వేళల్లో పోకిరీల ఆగడాలు

బోరబండ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): 'ఉన్న నాలుకకు మందువేస్తే.. కొండ నాలుక ఊడిపోయిన' చందగా మారింది భారత్‌నగర్ కమ్యూనిటీ హాల్ పరిస్థితి. బస్తీ ఏర్పడిన నాటి నుంచి కమ్యూనిటీ హాల్‌లో అరకొర వసతుల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా 65.35 లక్షల నిధులతో ఆధునిక సదుపాయాలతో కమ్యూనిటీహాల్‌ను బస్తీప్రజల కోసం నిర్మిస్తామని సెప్టెంబర్ 2020లో స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. బేస్‌మెంట్ వేసి తరువాత భవన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపేశారు. దీంతో ప్రజలు సమస్యలు మళ్లీ యథాతథంగానే మిగిలాయి. బస్తీలో జరిగే శుభకార్యాలకు ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌కు లక్షలరూపాయాలు ఖర్చు చేయాల్సి వస్తుండడంతో స్థానికులు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.

పోకిరీలకు అడ్డాగా..

భారత్‌నగర్‌లో నిర్మించ తలపెట్టిన సామాజిక భవనం పనులు మధ్యంతరంగా ఆగిపోవడంతో ఆ స్థలంలో పోకిరీలు అడ్డాగా మార్చుకుని రాత్రి వేళల్లో మద్యం తాగుతూ ఘర్షణలకు దిగుతున్నారు. దీంతో చుట్టుపక్కల ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. గొడవలు చేయొద్దని స్థానికులు తెలిపితే బెదిరింపులకు పాల్పడుతున్నారని బస్తీవాసులు వాపోతున్నారు. పోలీస్‌ల గస్తీ పెంచితే పోకిరీల సమస్యలు తీరుతుందని చెబుతున్నారు.



నిర్మాణంలో ఆగిపోయిన భారత్‌నగర్ కమ్యూనిటీహాల్

ప్రారంభంలోనే ఆగిన పనులు

భారత్‌నగర్‌లో నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్ పనులు ప్రారంభదశలోనే నిలిచిపోయాయి. పనులు ఆగిపోయి మూడు సంవత్సరాలకు పైగా అయిపోయింది. 65 లక్షల 35 వేల రూపాయల నిధులతో నిర్మించ తల పెట్టిన కమ్యూనిటీహాల్ పనులు ఎప్పటికి పూర్తి చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని పనులను పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

పోలీసు గస్తీ పెంచాలి



నిర్మాణం ఆగిపోయిన స్థలంలో పోకిరీలు రాత్రి వేళల్లో తిష్ట వేస్తున్నారు. మందు తాగి గొడవలు పడుతూ మాకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. రాత్రి 10 గంటల తరువాత పోలీస్‌లు గస్తీ తిరిగితే పోకిరీల బెడద ఉండదు.

- సాజిద, భారత్‌నగర్

వెల్‌డౌన్‌గా ఉంది

నేను బోరబండ ఏఈగా వచ్చి కొంత కాలమే అవుతుంది. భారత్‌నగర్‌లో నిలిచిపోయిన కమ్యూనిటీహాల్ పనులను పరిశీలించాను. వెల్‌డౌన్ (నిలిచిపోయినవి) అని సిస్టమ్ చూపిస్తుంది. అందుకు గల కారణాలను ఉన్నత అధికారులతో మాట్లాడి చెపుతా.

- భరత్, జీహెచ్ఎంసీ ఏఈ

పోలింగ్ బూత్ లేదు

కమ్యూనిటీ హాల్ పనులు నిలచి పోవడంతో బస్తీలో పోలింగ్ బూత్ లేక పక్క బస్తీలోకి వెళ్లి ఓటు వేసే పరిస్థితి. గతంలో బస్తీ వాళ్ల కరెంట్ బిల్లులు ఇక్కడే చెల్లించే వారము. ఇప్పుడు కరెంట్ బిల్లు చెల్లించడానికి దూరం వెళ్లాల్సి వస్తోంది.

- ఖలీల్, భారత్‌నగర్ బస్తీ అధ్యక్షుడు



క్యాలెండరును ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ తదితరులు

పేదల పెన్నిధి బాబూ జగ్జీవన్‌రాం

పంజాగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త జగ్జీవన్‌రాం ఆశయ సాధన కోసం కృషి చేస్తామని బాబూ జగ్జీవన్‌రాం ఆల్ ఇండియా సమతా మూవ్‌మెంట్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సి.సత్యనారాయణ అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షుడు జగన్నాయక్, అధికార ప్రతినిధి భోనసాయక్, తదితరులతో కలిసి సంస్థ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. బాబూ జగ్జీవన్‌రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో సంస్థ ప్రతినిధులు జంగయ్య, నరేష్‌కుమార్, పి.జోగి, సురేష్, యశోదర దేవి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేజర్ ఎస్ఎంజి ఖాద్రీ

ముస్లిం డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

పంజాగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముస్లిమ్స్ కలెక్టివ్ ఫర్ జస్టిస్ సంస్థ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ తమను కలవడానికి కూడా అవకాశం ఇవ్వలేదని, అలాంటి పని ప్రస్తుత ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చేయొద్దని సంస్థ ప్రతినిధులు అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ సభ్యులు మేజర్ ఎస్.ఎం.జి ఖాద్రీ, ఖాలీద్ రసూల్‌ఖాన్, డాక్టర్ ఇక్బాల్ జావీద్, కుత్సియా తబస్సుమ్, అఫ్సర్ జహన్, తదితరులు మాట్లాడారు. ముస్లిం కమ్యూనిటీకి చెందిన నిజాయితీపరులైన రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఎంతోమంది ఉన్నారని వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలన్నారు. వక్ఫ్ బోర్డు, హజ్ కమిటీ, ఉర్దూ అకాడమీలకు నిజాయితీపరులను నియమించాలన్నారు. ముస్లిం అభివృద్ధికి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. పాతబస్తీవాసులకు మెట్రోరైలు సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. సంస్థ సభ్యులు షకీల్, సనావుల్లాఖాన్, ఎస్.ఎస్.తన్వీర్, నయీముల్లా షరీఫ్ పాల్గొన్నారు.

చిన్నారుల్లో విశేష ప్రతిభ



శ్లోకతో చెస్ ఆడుతున్న సూపర్ గ్రాండ్ మాస్టర్ సెర్జి తివియాకోవ్

బంజారాహిల్స్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల్లో విశేష ప్రతిభ దాగి ఉందని, రానున్న రోజుల్లో మేటి క్రీడాకారులుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విజయాలను సాధిస్తారని రష్యన్ చెస్ క్రీడాకారుడు, సూపర్ గ్రాండ్ మాస్టర్ సెర్జి తివియాకోవ్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో రెండురోజుల పాటు నిర్వహించిన శిక్షణా శిబిరంలో చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. క్రీడాకారులకు తన అనుభవాలు, మెళకువలు, సూచనలు చేశారు. భారతీయులు కనిపెట్టిన చెస్ ప్రపంచంలో తెలివైన ఆటగా ప్రసిద్ధికెక్కిందని, చెస్‌తో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మాస్టర్, గ్రాండ్ మాస్టర్స్ శ్లోక దండు, తనీష్ ఆటతీరు అద్వితీయమని, అకాడమీ చిన్నారులు చాలా చురుకుగా ఆటతీరును కనబరుస్తున్నారని అన్నారు. అకాడమీ సీఈఓ సందీప్‌నాయుడు మాట్లాడుతూ సెర్జి తివియాకోవ్ వరల్డ్ చాంపియన్స్‌పై గెలిచారన్నారు. కార్యక్రమంలో కోచ్‌లు చైతన్య, శీతల్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేన్సర్ సమ్మిట్‌లో డాక్టర్ సాయిరాం తదితరులు

కేన్సర్ సమ్మిట్‌కు డాక్టర్ సాయిరాం

హైదరాబాద్ సిటీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): బెంగుళూరులో ఆదివారం నిర్వహించిన కేన్సర్ సమ్మిట్-24కు సీనియర్ అంకాలజిస్టు, స్వర్ణసాయి ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సాయిరాం హాజరయ్యారు. ఈ సమ్మిట్‌లో తల, మెడ కేన్సర్లపై సామూహిక చర్చ నిర్వహించారు. ఇందులో పలు రాష్ట్రాలకు చెందిన అంకాలజిస్టులు పాల్గొన్నారు. కేన్సర్లలో ప్రధానంగా తల, మెడకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. తల, మెడ కేన్సర్లకు సంబంధించిన ఆధునాతన చికిత్సలు, వైద్య అంశాలపై ఆయన వివరించారు.

కండక్టర్ అకౌంట్ నుంచి రూ.50 వేలు మాయం

యూసుఫ్‌గూడ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ మోసగాళ్లు కండక్టర్ అకౌంట్ నుంచి రూ.50 వేలు మాయం చేశారు. ఈ ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జవహర్‌నగర్‌కు చెందిన సీహెచ్ సాయిప్రసాద్ కండక్టర్. ఈనెల 21వ తేదీన గుర్తుతెలియని వ్యక్తులు తన అకౌంట్ నుంచి వివిధ ఏటీఎంల నుంచి 10 వేల చొప్పున ఐదు సార్లు డ్రా చేశారు. బ్యాంకుకు వెళ్లి విచారించగా తమకు తెలియదని చెప్పటంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వృద్ధురాలి ఇంట్లో చోరీ

యూసుఫ్‌గూడ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఒంటరిగా ఉంటున్న వృద్ధుల ఇంట్లో నగదు, బంగారం చోరీకి గురయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధురానగర్ కాలనీకి చెందిన కె.ఝాన్సీలక్ష్మి(60) తన భర్త చనిపోవటంతో తండ్రి వద్దనే ఉంటుంది. వారి ఇంట్లో ఇద్దరు పని మనుషులు, ఒక డ్రైవర్ విధులు నిర్వహిస్తుంటారు. వారు తరచూ ఝాన్సీగదికి వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో ఈనెల 26వ తేదీ తన అల్మారాలో దాచిన చెవిరింగులు కనిపించలేదు. అనంతరం 27వ తేదీన రూ.40 వేల నగదు, ఆధార్‌కార్డు, పాన్ కార్డు, ఇతర కార్డులు కనిపించలేదు. అందరినీ విచారించిన తరువాత మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

యువకుడి అదృశ్యం

టెలికాలర్ ఉద్యోగం వద్దని తండ్రి వారించాడని ఓ యువకుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కార్మికనగర్‌లో నివసించే కణితి రవికుమార్ కార్పెంటర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడు. ఈనెల 12వ తేదీన అతడి కుమారుడు పుష్పక్ సాయిబ్రహ్మేంద్రకు రూ.13 వేల జీతంతో ఓ ప్రైవేట్ సంస్థలో టెలీకాలర్‌గా జాబ్ వచ్చింది. ఆ ఉద్యోగం వద్దని తండ్రి చెప్పటంతో ఇద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చాయి. దీంతో సాయిబ్రహ్మేంద్ర ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుమారుడి కోసం వెతికినా ఫలితం లేకపోవటంతో తండ్రి రవికుమార్ మధురానగర్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు.

ఉద్యోగం పేరుతో స్నేహితుడికే టోపీ

ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి స్నేహితుడి వద్ద డబ్బు తీసుకుని మోసం చేశాడో వ్యక్తి. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కడప ప్రాంతానికి చెందిన సీహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి గతేడాదిగా వెంగళరావునగర్ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు. తాత్కాలికంగా ఓ రెస్టారెంట్‌లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గతేడాది నవంబర్ 4వ తేదీన తన ఇంటర్మీడియట్ స్నేహితుడు వెలగపూడి రాజ్‌దీప్ పరిచయం అయ్యాడు. మాటల మధ్యలో ఉద్యోగం కోసం వెతుకుతున్నానని చెప్పటంతో తనకు ఏబీసీ ఐటీ సొల్యూషన్స్ సంస్థలో తెలిసిన వారు ఉన్నారని, రూ.3.50 లక్షలు చెల్లిస్తే మంచి జీతం వస్తుందని నమ్మించాడు. తనకు తెలిసిన చిన్ననాటి స్నేహితుడే కదా అని డిసెంబర్ 6వతేదీన రూ.3 లక్షలా 24 వేలా 700 రూపాయలు చెల్లించాడు. దీంతో అతను ఫేక్ కంపెనీ ఐడీ ఒకటి పంపాడు. అక్కడకు వెళ్లి చూస్తే అక్కడ ఏమీ లేదు. గూగుల్‌లో వెతికినా కంపెనీ వివరాలు కనిపించలేదు. దీంతో స్నేహితుడు రాజ్‌దీప్‌కు ఫోన్ చేసి అడగటంతో డబ్బు తిరిగి ఇస్తానని చెప్పాడు. నెల రోజులు గడిచినా డబ్బులు ఇవ్వకపోగా ఫోన్ స్విచ్ఛాఫ్ చేయటంతో విష్ణువర్ధన్‌రెడ్డి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పాక లింగమల్లుయాదవ్

పంజాగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ధర్మ టీచర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాక లింగమల్లు యాదవ్, దామెర ఉపేందర్ యూనియన్ నాయకులతో కలిసి మాట్లాడారు. విద్య, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, 13 జిల్లాలలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మల్టీ జోన్-2లో ఆగిపోయిన గెజిటెడ్ హెడ్మాస్టర్, స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతులకు షెడ్యూల్ విడుదల చేయాలని, బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలన్నారు. సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలన్నారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు సంబంధించిన నిధులను రిలీజ్ చేయాలన్నారు. పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

- అధ్యక్షుడిగా పాక లింగమల్లుయాదవ్, గౌరవ సలహాదారుగా డాక్టర్ కొండా ఆశన్న, ప్రధాన కార్యదర్శులుగా దామెర ఉపేందర్, కె.రాజు, బి.సుధాకర్, ఉపాధ్యక్షుడిగా పి.అశోక్, ఎస్.రమేష్, కోశాధికారిగా పి.జనార్ధన్, కార్యదర్శులుగా టి.హరికిషన్, ఎం.శంకర్, బి.సాంబయ్య, ఎస్.నాగరాణి, సి.రవిచంద్రన్‌లతో పాటు మరో 16 మంది కార్యవర్గసభ్యులుగా ఎన్నికయ్యారు.

ఇన్సూరెన్స్ రెన్యువల్ అంటూ మోసం

హైదరాబాద్ సిటీ. జనవరి 28 (ఆంధ్రజ్యోతి): గతంలో ఇన్సూరెన్స్ తీసుకున్న వారి వివరాలు సేకరించి రెన్యువల్ పేరుతో మోసం చేస్తున్న ఇద్దరిని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నైకి చెందిన బల్లారి పవన్ కుమార్(27), కర్నూలుకు చెందిన సౌద్రి బసవరాజ్(27) కాల్ సెంటర్ ఏర్పాటు చేసుకున్నారు, చోళమండలం ఎంఎస్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలో పాలసీ తీసుకున్న వారి వివరాలు సేకరించారు. కాల్ సెంటర్ నుంచి వారికి ఫోన్‌లు చేయించి, చోళ ఇన్సూరెన్స్ నుంచి ఫోన్ చేస్తున్నామని, ఇన్సూరెన్స్ రెన్యువల్ పేరుతో కొద్ది మొత్తాలు తమ ఖాతాలో జమ చేయించుకున్నారు. వీరిపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకున్నారు.



జూపార్కులో కిక్కిరిసిన జనం

సందర్శకులతో కిటకిటలాడిన జూపార్కు

మదీన, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): జూపార్కులో ఆదివారం సందర్శకుల సందడి కనిపించింది. సెలవు దినం కావడంతో నగరం నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా సందర్శకులు వచ్చారు. సుమారు 17 వేల మంది జూను తిలకించారు. జంతువులను దగ్గరి నుంచి చూసి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులు టాయ్ ట్రైన్‌లో కూర్చుని జూను చూస్తూ కేరింతలు కొట్టారు. స్నేక్ సెల్ సొసైటీ వాలంటీర్లు 'స్నేక్ షో' నిర్వహించి పాముల గురించి, వాటిలోని రకాలు, వాటి జీవనశైలి తదితర అంశాల గురించి సందర్శకులకు అవగాహన కల్పించారు.

అపోలోలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలు

ప్రశంసా పత్రాన్ని అందజేసిన కలెక్టర్ అనుదీప్ దుర్గిశెట్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన కింద అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దుర్గిశెట్టి అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సీవోవో అపర్ణారెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ఇనిస్టిట్యూట్ రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగులకు చికిత్స అందించినట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్ దీపక్ చోడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా, జాయింట్ కలెక్టర్ మధుసూదన్, ఏఐఎంఎస్ఆర్ సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజేష్, అడ్మిన్ ఆఫీసర్ సునీల్ పాల్గొన్నారు.



అపర్ణారెడ్డికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి

భద్రాద్రి రామాలయ ప్రత్యేక పోస్టల్ కవర్ ఆవిష్కరణ

- రాష్ట్రంలో 6,266 పోస్టాఫీసులతో 4 కోట్ల మందికి సేవలు
- కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్

హైదరాబాద్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి రామాలయ ప్రత్యేక పోస్టల్ కవర్‌ను డాక్ సదన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం దేశ వ్యాప్తంగా పల్లె, పట్టణాల్లో సేవలు అందించిన ఏకైక సంస్థ తపాలా శాఖ అని గుర్తుచేశారు. తపాలా శాఖలో పాస్‌పోర్టు, ఆధార్ సేవలు అందిస్తున్నట్టు వెల్లడించారు. మహిళల కోసం మహిళా సమ్మాన్, బాలికల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, వృద్ధులకు సీనియర్ సిటిజన్ పథకాలే కాకుండా ఆర్థిక చేయూత కోసం పలు పథకాలు తపాలా శాఖలో అందుబాటులో ఉన్నట్టు తెలిపారు. తెలంగాణలో 6,266 పోస్టాఫీసుల ద్వారా 4.01 కోట్ల మంది ప్రజలకు సేవలు అందిస్తున్నట్టు వివరించారు. దేశ వ్యాప్తంగా 66 వేల పోస్టాఫీసులున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్. రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సురేఖ, హైదరాబాద్ రీజియన్ పీఎంజీ శ్రీతల, డీపీఎస్ దేవరాజ్, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి దేవ్‌సిన్హ్ చౌహాన్. చిత్రంలో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్. రెడ్డి తదితరులు

ఉత్సాహంగా దుర్గంచెరువు రన్

రాయదుర్గం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఇనార్బిట్ దుర్గంచెరువు రన్- 2024లో పలువురు అథ్లటిక్స్, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కే, 10కే, 21కే విభాగాల్లో నిర్వహించిన రన్‌లో సుమారు 6,250మంది రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారు జామున నిర్వహించిన ఈ రన్‌ను మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్, డీసీపీ శిల్పవల్లి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహషబరీస్, అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ రన్‌లో విష్ణుమిత్‌రావు పురుషుల్ ఆఫ్ మారథాన్ విన్నర్‌గా నిలిచారు. ఉమా మద్రిపల్లి మహిళ ఆఫ్ మారథాన్ విజేతగా నిలిచారు. 10కిలోమీటర్ల విభాగంలో సాహేల్ అత్యంత వేగవంతంగా రన్‌ను పూర్తిచేస్తే, మహిళ విభాగంలో బాధప్ విజేతగా నిలిచారు. ఐడీసీఆర్ 2024 భాగస్వామ్యంగా ఉన్న నిర్మాణ్‌తో కలిసి సేకరించి సుమారు రూ.60 లక్షలను ఎల్‌జీబీటీక్యూ మహిళ ఆర్థిక సాధికారత కోసం ఉపయోగించనున్నట్లు తెలిపారు.



రన్‌ను ప్రారంభిస్తున్న పోలీస్ అధికారులు

జోడో న్యాయ యాత్రకు మద్దతుగా వాక్

నేడు జూబ్లీహిల్స్ చెక్ పోస్టు నుంచి సోమాజిగూడ వరకు..



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సికింద్రాబాద్ ఆర్గనైజేషన్ సభ్యులు

పంజాగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు మద్దతుగా వాక్‌ను నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ ఆర్గనైజేషన్ వలంటీర్ హర్షవర్ధన్, రంగారెడ్డి తెలిపారు. ఆదివాసీ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 29న జూబ్లీహిల్స్ చెక్ పోస్టు నుంచి సోమాజిగూడలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వరకు చేపట్టనున్న వాక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా 300కు పైగా ఎంపీ స్థానాలు గెలుస్తోందన్నారు. 29న నిర్వహించనున్న వాక్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి, తదితరులు పాల్గొంటారన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు వినయ్‌కుమార్, రాజశేఖర్, అజయ్, సౌజన్య, రబిక, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నోరూరిస్తున్న గుజరాతీ రుచులు

హైదరాబాద్ సిటీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): నగరవాసులకు అసలైన గుజరాత్ వంటకాల రుచులను చూపడానికి గుజరాత్ పర్యాటక శాఖ, అమీర్‌పేటలోని మ్యారిగోల్డ్ హోటల్‌లో ఓ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించింది. గుజరాత్ వంటకాల తయారీలోని క్లిష్టతను అతిథులకు ప్రదర్శిస్తూనే మినీ హండ్వో, ఖ్యాండ్వీ, దోక్లా వంటి స్నాక్స్, గుజరాతీ కాఢీ, బజ్రా నో రోట్లో, సెవ్ తమేత ను షాక్ వంటి మెయిన్ కోర్సు వంటకాలనూ రుచి చూపారు. ఈ ఫెస్ట్‌లో పర్యాటక శాఖ ప్రతినిధులతో పాటుగా నగరంలోని పలు హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

నేడు ఖైరతాబాద్ బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం

బంజారాహిల్స్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం ఈనెల 29 బంజారాహిల్స్‌లోని లేక్‌వ్యూ బంజారాలో నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల విషయం చర్చించి పార్టీ విజయతీరాలకు చేర్చేందుకు చేయాల్సిన పనులపై సమీక్షించనున్నట్టు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. విఠల్‌రావునగర్, ఏటయూ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, కుమ్మరి బస్తీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు, జూబ్లీహిల్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు, హుడా, ఇందిరానగర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

- గ్రీన్‌ల్యాండ్స్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. అల్లావుద్దీన్ కోటి, టీకేగూడ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పీసీటీ, అమీర్‌పేట, శ్రీనివాసనగర్ ఈస్ట్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు.
- సైఫాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రేమానంద్ పాయ్ తెలిపారు. తెలుగు యూనివర్సిటీ, బ్రాండ్ ఫ్యాక్టరీ, ఫతేమైదాన్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, మారుతినగర్, సత్యం కంప్యూటర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఎన్ఆర్ఆర్‌పురం హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షుడి మృతి



అంజయ్య (ఫైల్)

బోరబండ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): నూకల రామచంద్రారెడ్డిపురం (ఎన్ఆర్ఆర్‌పురం) హౌసింగ్ సొసైటీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ అధ్యక్షుడు కె.అంజయ్య(85) ఆదివారం మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయకులు పార్టీలకతీతంగా తరలివచ్చి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఎన్ఆర్ఆర్‌పురం హౌసింగ్ సొసైటీకి, సైట్-1 కాలనీ అభివృద్ధికి అంజయ్య ఎంతో సేవ చేశారని ఎంఐఎం నాయకులు వినర్సింగ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు విజయ్‌కుమార్, బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కృష్ణమోహన్‌తో పాటు సొసైటీ అధ్యక్షుడు ఎంఏ సత్తార్, నరసింహారెడ్డి తెలిపారు.

తీరిన సండే మార్కెట్ కష్టాలు

సనత్‌నగర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): సండే వచ్చిందంటే చాలు ఇళ్ల మధ్యకు వచ్చే సంతలో జెక్‌కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని రోడ్లు సంత స్టాల్స్, జంతువుల విక్రేతలతో నిండిపోవడంతో ఆదివారం వచ్చిందంటే కాలనీవాసులకు బయటకు వెళ్లి రావడం కష్టంగా మారేది. ఆదివారం జెక్ కాలనీలోని రోడ్లకు సమీపంలో మేకలు, గొర్రెలు, నాటుకోళ్లు విక్రయిస్తున్నారు. కొనుగోలుకు పెద్దసంఖ్యలో జనం రావడంతో కాలనీవాసులకు కంటి మీద కునుకు లేకుండా పోయిం ది. ఆదివారం సంత పేరుతో తమకాలనీలోకి ప్రశాంతతకు భంగం కలిగిస్తుండడంతో కాలనీ ఫెడరేషన్ ప్రతినిధులు మానవహక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. కమిషన్ ఆదేశాల మేరకు పోలీసులు సమస్యకు కాలనీకి వచ్చే మార్గానికి అడ్డంగా భారీ షీటుతో గోడ నిర్మించారు. గోడ దాటి విక్రేతలు రాకుండా పోలీసుల సాయంతో చర్యలు తీసుకోవడంతో జెక్‌కాలనీవాసులు ఈ ఆదివారం ఎలాంటి సంత గొడవ లేకుండా ప్రశాంతంగా గడిపారు.





ఆదివారం సంత, షీట్ గోడతో జెక్‌కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు



ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న టీపీసీసీ కార్యదర్శి వహీదుద్దీన్

ఎమ్మెల్సీని కలిసిన మైనారిటీ నేతలు

బౌద్ధనగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సికింద్రాబాద్ నియోజకవర్గ మైనారిటీ నేతలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారాసిగూడ మహ్మద్‌గూడకు చెందిన టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ వహీదుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శాలువాలు కప్పి పూలదండలు వేసి సత్కరించారు.

నేడు కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం

బౌద్ధనగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశాన్ని సోమవారం ఉదయం నామాలగుండు బీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని పీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్‌లు పాల్గొంటారని, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



అనాథలకు ఆహార పొట్లాలు అందిస్తున్న స్కైఫౌండేషన్ ప్రతినిధులు

ఆహార పొట్లాలు పంపిణీ

పద్మారావునగర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): పద్మారావునగర్‌లోని స్కైఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌పై ఆకలికి అలమటిస్తూ దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్న అనాథలు, అభాగ్యులు, దివ్యాంగులు, చిన్నారులు, మహిళలకు ఆహార పొట్లాలను అందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వై.సంజీవకుమార్ మాట్లాడుతూ రోజు రోజుకు హైదరాబాద్ మహానగరంలో నిరాశ్రయుల సంఖ్య పెరిగి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో మానవతా విలువలు పడిపోవడమే దీనికి ముఖ్య కారణమని అన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు పావని, సభ్యులు నేహ, అఖిల్, ఇర్ఫాన్, మనోస్విని, ప్రతభ, నికిత, మనీష, సంజనయాదవ్, సాయినిఖిల్, దినేశ్, ప్రధాన్‌రాజ్,సాయిప్రకాశ్, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.



మహాజన సోషలిస్ట్ పార్టీ సమావేశంలో నాయకులు

మాదిగల, ఉపకులాల భవిష్యత్తే ఎస్సీ వర్గీకరణ

బౌద్ధనగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): మాదిగల, ఉపకులాల భవిష్యత్తే ఎస్సీవర్గీకరణ అని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పీ) జాతీయ నాయకుడు శామ్యూల్‌మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నర్సింహారావు అన్నారు. ఆదివారం పార్శిగుట్ట న్యూఅశోక్‌నగర్ కమ్యూనిటీ హాలులో సికింద్రాబాద్ ఇన్‌చార్జి డప్పు మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన బౌద్ధనగర్ డివిజన్ ఎంఎస్‌పీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ మీదనే ఆధారపడి ఉన్న వర్గీకరణ అంశం ప్రసుత్తం చివరి దశకు చేరిందన్నారు. సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన అత్యున్నత ధర్మాసనం విచారణ చేపడుతున్న సందర్భంగా మాదిగలందరూ ఒక తాటిమీదకు వచ్చి మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంఎస్‌పీ నూతన కమిటీని ఎన్నుకున్నారు. బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడిగా కొప్పుల సాయి కుమార్‌మాదిగ, ఉపాధ్యక్షుడిగా దేవేందర్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి త్రినేత్ర, ప్రచార కార్యదర్శి ఆరోల్ల రాజేష్‌ముదిరాజ్, ఎస్.రాజు నియమితులయ్యారు.



సీవోవో అపర్ణారెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అపోలో ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలకు గుర్తింపు

ప్రశంసా పత్రాన్ని అందజేసిన కలెక్టర్ అనుదీప్ దుర్గిశెట్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన కింద అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దుర్గిశెట్టి అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సీవోవో అపర్ణారెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ఇనిస్టిట్యూట్ రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగులకు చికిత్స అందించినట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ వెంకట్ దీపక్ చేడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా, జాయింట్ కలెక్టర్ మధుసూదన్, ఏఐఎంఎస్ఆర్ సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజేష్, అడ్మిన్ ఆఫీసర్ సునీల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం సీనియర్ నర్సుకు అవార్డు

- ప్రశంసా పత్రాన్ని అందజేసిన కలెక్టర్ అనుదీప్



అవార్డు అందుకుంటున్న నర్సు విద్యాప్రీతి

అడ్డగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్య భద్రతలో రోగులకు నిరంతర సేవలందించి అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రం సీనియర్ నర్సుగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న విద్యాప్రీతి రాష్ట్ర ప్రభుత్వం నుంచి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా శనివారం సాయంత్రం బెస్ట్ నర్సు అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా విద్యాప్రీతి మాట్లాడుతూ అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో విధి నిర్వహణలో ప్రజల సంక్షేమం ఆరోగ్యభద్రత విషయంలో పనిచేసినందుకు తనకు ఈ బెస్ట్ నర్సు అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం తన సేవల్ని గుర్తించి బెస్ట్ నర్సుగా అవార్డు అందించడంతో మరింత బాధ్యత కల్పించిందన్నారు. అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో వైద్య పరీక్షల కోసం వచ్చే రోగులకు సేవలందించడమే గాకుండా వైద్యం, మందులు వాడకంపై అవగాహన కల్పిస్తూ, కరోనా కష్ట కాలంలో తాను కుటుంబ సభ్యుల్ని దూరం చేసుకుని విధి నిర్వహణలో భాగంగా క్రమం తప్పకుండా ఆస్పత్రిలో పనిచేసి కరోనా రోగులకు సేవలందించానని గతంలో కూడా తనకు ప్రభుత్వం నుంచి అవార్డు వచ్చిందన్నారు. బాధ్యతతో పనిచేస్తే తమ సేవల్ని ప్రభుత్వం గుర్తించడం ఆనందంగా ఉందన్నారు.

పొంగుతున్న డ్రైనేజీలు.. పారుతున్న మురుగు

- పట్టించుకోని అధికారులు, పాలకులు..
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బౌద్ధనగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నిత్యం డ్రైనేజీలు పొంగుతున్నాయి. దీంతో మురుగునీరు నిత్యం రోడ్లపై పరుగులు పెడుతోంది. సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఫిర్యాదులు చేసినా తాత్కాలికంగా మరమ్మతులు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహ్మద్‌గూడ నాలా వద్ద సంవత్సరంలో 365రోజులు డ్రైనేజీ ఓవర్ ఫ్లోతో మ్యాన్‌హోల్స్ లీక్ అయ్యి మురుగునీరు రోడ్లపై రావడంతో పాటు బస్తీల్లోకి వెళుతోంది. వారాసిగూడ చౌరస్తా నుంచి మహ్మద్‌గూడ నాలా ప్రధాన రోడ్డు మీదుగా ముషీరాబాద్, పద్మారావునగర్‌ల మీదుగా సచివాలయం, సికింద్రాబాద్‌తో పాటు తదితర ప్రాంతాలకు వందలాది వాహనాలు ఈ రోడ్డు మీదే వెళ్తుంటాయి. గతుకులు పడి గుంతల్లో నిల్వ ఉన్న మురికినీటిలో



శ్రీనివాసనగర్‌లో రోడ్డుపై గుంతల్లో నిలిచిన మురుగు


నుంచే వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులుపడుతున్నారు. గతంలో ఇక్కడ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి డ్రైనేజీ పైపులైన్ నిర్మాణపనులు చేపట్టి సీసీ రోడ్డు వేసినా సమస్య పరిష్కారం కాలేదు. నిత్యం కాలువలాగ ప్రధానరోడ్డుతో పాటు బస్తీల్లో మురికినీరు పారుతుండడంతో స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారు. దోమలు వ్యాప్తి చెంది పిల్లలు, పెద్దలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలు ఉన్నా ఈ డ్రైనేజీ సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురికినీరు రోడ్లపై నిల్వ ఉండడంతో రోడ్లు గుంతలు పడి అధ్వానంగా తయారయ్యాయని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీతాఫల్‌మండి డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్, బ్రాహ్మణబస్తీ, శ్రీదేవి నర్సింగ్‌హోమ్ తదితర ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయి. శ్రీనివాసనగర్ చౌరస్తా వద్ద మురికినీరు రోడ్లపై ఉండడంతో గుంతలు పడిన రోడ్లపై ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ రోడ్డుపై స్కందగిరి ఆలయానికి ప్రతినిత్యం భక్తులు అధిక సంఖ్యలో వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి శుక్రవారం ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ పెడుతుంటారు. కూరగాయలకు వచ్చే మహిళలు రోడ్లపై ఉన్న మురికినీరులో నడుచుకుంటూ వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు. మురికినీరు వల్ల దోమలు విపరీతంగా వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

చిన్నారి గుండెలో 'అయోధ్య'

- సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించిన అయోధ్య ఆలయం

అడ్డగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): ఆటాడుకోవాల్సిన వయస్సులో శ్రీరాముడు గుర్తుకొచ్చింది, చిట్టిపొట్టి చేతులతో అట్టముక్కలతో అయోధ్యను తయారు చేసి చూపరులను అబ్బురపరిచింది. వినాయక్‌నగర్‌కు చెందిన వినయ్‌కుమార్, భావన కుమార్తె బి. సాయి తన్వీక. తన్వీక వినాయక్ నగర్‌లోని లిటిల్ స్ప్రింగ్ ప్రైమరీ స్కూలులో ఫస్ట్ క్లాస్ చదువుతుంది. చదువుతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంటే చాలా ఇష్టం, స్కూలులో జరిగిన సైన్స్ ఫెయిర్‌లో అయోధ్య ఆలయాన్ని అట్టముక్కలతో తయారు చేసి ప్రదర్శించింది. అందరి మనస్సులో దైవాత్మిక శక్తి ప్రదర్శించడంతో చూపరులను అబ్బుర పరిచింది. చాలామంది చిన్నారులు అవో ఇవో బొమ్మలు తయారు చేసినా, సాయి తన్వీక మాత్రం అట్టముక్కలతో అయోధ్య ఆలయాన్ని తయారు చేసి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించడంతో స్కూలు ప్రిన్సిపాల్ ధన్‌రాజ్ చేతుల మీదుగా ఫస్ట్ ప్రైజ్ అందుకున్నారు. విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచినప్పుడు వారిలో నైపుణ్యం పెరుగుతుందని ప్రిన్సిపాల్‌తో పాటు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.



సాయి తన్వీక తయారు చేసిన అయోధ్య ఆలయం



సైన్స్ ఫెయిర్‌లో సాయి తన్వీక

పోస్టల్ విభాగం సేవలు అభినందనీయం

- కేంద్ర మంత్రి దేవ్‌సిన్హ్ జెసింగ్ భాయ్ చౌహాన్
- భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పోస్టల్ కవర్ ఆవిష్కరణ

మంగళ్‌హాట్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): కొవిడ్ సమయంలో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ అమల్లో ఉండగా పోస్టల్ విభాగం ఉద్యోగులందించిన సేవలు ప్రతి ఒక్కరూ అభినందించదగ్గవని కేంద్ర మంత్రి దేవ్‌సిన్హ్ జెసింగ్ భాయ్ చౌహాన్ పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న పేదల వరకు పోస్టల్ సేవలు విస్తరించాయని ఆయన తెలిపారు. తెలంగాణ పోస్టల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన శతాబ్దాల నాటి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ప్రత్యేక పోస్టల్ కవర్‌ను భద్రాచలం నుంచి వచ్చిన వేద పండితులు, అర్చకుల వేదమంత్రాల నడుమ ఆబిడ్స్ డాక్ సదన్ వేదికపై కేంద్ర మంత్రి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి డిజిటల్ లావాదేవీలను విస్తరించి అన్ని జిల్లాలకు వేగంగా పోస్టల్ సేవలందేలా చేశామని గుర్తు చేశారు. పోస్టల్ విభాగంలోని ఉద్యోగులు ఎంతో నిబద్ధతతో సేవలందిస్తున్నారని చెప్పారు. తొలుత 'సుకన్య సమృద్ధి యోజన' అకౌంట్ ప్రారంభించిన వారికి పాసు పుస్తకాలను అందించడంతోపాటు పలువురు బాధితులకు ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. అనంతరం వేద పండితులను, పోస్టల్ విభాగం ఉద్యోగులను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ పీవీఎస్ రెడ్డి, అధికారులు స్నేహ, భద్రాచలం వేదపండితులు, అర్చకులు, పోస్టల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి దేవ్‌సిన్హ్ జెసింగ్ భాయ్ చౌహాన్, తదితరులు

ముస్లిం డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి

- ముస్లిమ్స్ కలెక్టివ్ ఫర్ జస్టిస్ సంస్థ

పంజాగుట్ట, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముస్లిమ్స్ కలెక్టివ్ ఫర్ జస్టిస్ సంస్థ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ తమను కలవడానికి కూడా అవకాశం ఇవ్వలేదని, అలాంటి పని ప్రస్తుత ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి చేయొద్దని సంస్థ ప్రతినిధులు అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ సభ్యులు మేజర్ ఎస్.ఎం.జి ఖాద్రీ, ఖాలీద్ రసూల్‌ఖాన్, డాక్టర్ ఇక్బాల్ జావీద్, కుత్సియా తబస్సుమ్, అఫ్సర్ జహన్, తదితరులు మాట్లాడారు. ముస్లిం కమ్యూనిటీకి చెందిన నిజాయితీపరులైన రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ఎంతోమంది ఉన్నారని వారి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకోవాలన్నారు. వక్ఫ్ బోర్డు, హజ్ కమిటీ, ఉర్దూ అకాడమీలకు నిజాయితీపరులను నియమించాలన్నారు. ముస్లిం అభివృద్ధికి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. పాతబస్తీవాసులకు మెట్రోరైలు సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలన్నారు. సమావేశంలో సంస్థ సభ్యులు షకీల్, సనావుల్లాఖాన్, ఎస్.ఎస్.తస్వీర్, నయీముల్లా షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేజర్ ఎస్ఎంజి ఖాద్రీ

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌కు భట్టికి ఆహ్వానం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వచ్చే నెలలో హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆ సంఘం జాతీయ జీవితకాల అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో భట్టిని మర్యాదపూర్వకంగా కలిసి, పోటీల వివరాలను తెలియజేశారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత హైదరాబాద్‌లో ఈ ప్రతిష్టాత్మక పోటీలు నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ సహకారం కావాలని భట్టిని లక్ష్మణ్ రెడ్డి కోరారు. ఈ పోటీలు ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్నాయి. 20 రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.



భట్టిని ఆహ్వానిస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి

నిత్యాన్నదాన పథకానికి రూ.25 లక్షల విరాళం

శ్రీశైలం, జనవరి 28: శ్రీశైలం దేవస్థానం భక్తులకు నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ పథకానికి ఆదివారం సికింద్రాబాద్ రాణి కన్‌స్ట్రక్షన్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు చెందిన గల్లా గుండయ్య అనే భక్తుడు రూ.25లక్షల విరాళాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజుకు అందజేశారు. దాతలకు దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు, స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేష్, ప్రజాసంబంధాల అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా దుర్గంచెరువు రన్

రాయదుర్గం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఇనార్బిట్ దుర్గంచెరువు రన్- 2024లో పలువురు అథ్లటిక్స్, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కే, 10కే, 21కే విభాగాల్లో నిర్వహించిన రన్‌లో సుమారు 6,250మంది రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారు జామున నిర్వహించిన ఈ రన్‌ను మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్, డీసీపీ శిల్పవల్లి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహషబరీస్, అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ రన్‌లో విష్ణుమితల్‌రావు పురుషుల్ ఆఫ్ మారథాన్ విన్నర్‌గా నిలిచారు. ఉమా మర్రిపల్లి మహిళ ఆఫ్ మారథాన్ విజేతగా నిలిచారు. 10కిలోమీటర్ల విభాగంలో సాహేల్ అత్యంత వేగవంతంగా రన్‌ను పూర్తిచేస్తే, మహిళ విభాగంలో బాధవ్ విజేతగా నిలిచారు.

ఐడీసీఆర్ 2024 భాగస్వామ్యంగా ఉన్న నిర్మాణ్‌తో కలిసి సేకరించి సుమారు రూ.60 లక్షలను ఎల్‌జీబీటీక్యూ మహిళ ఆర్థిక సాధికారత కోసం ఉపయోగించనున్నట్లు తెలిపారు.



జూపార్కులో కిక్కిరిసిన జనం

సందర్శకులతో కిటకిటలాడిన జూపార్కు

మదీన, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): జూపార్కులో ఆదివారం సందర్శకుల సందడి కనిపించింది. సెలవు దినం కావడంతో నగరం నుంచే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుంచి సందర్శకులు వచ్చారు. సుమారు 17 వేల మంది జూను తిలకించారు. జంతువులను దగ్గరి నుంచి చూసి ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారులు టాయ్ ట్రైన్‌లో కూర్చుని జూను చూస్తూ కేరింతలు కొట్టారు. స్నేక్ సెల్ సొసైటీ వాలంటీర్లు 'స్నేక్ షో' నిర్వహించి పాముల గురించి, వాటిలోని రకాలు, వాటి జీవనశైలి తదితర అంశాల గురించి సందర్శకులకు అవగాహన కల్పించారు.

ఇన్సూరెన్స్ రెన్యువల్ అంటూ మోసం

- ఇద్దరిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైం పోలీసులు

హైదరాబాద్ సిటీ. జనవరి 28 (ఆంధ్రజ్యోతి): గతంలో ఇన్సూరెన్స్ తీసుకున్న వారి వివరాలు సేకరించి, ఇన్సూరెన్స్ రెన్యువల్ పేరుతో మోసం చేస్తున్న ఇద్దరిని హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నైకి చెందిన బల్లారి పవన్ కుమార్ (27), కర్నూలుకు చెందిన సొద్రి బసవరాజ్ (27) ఇద్దరూ కలిసి కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారు, చోళమండలం ఎంఎస్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్న వారి వివరాలు సేకరించారు. కాల్ సెంటర్ నుంచి వారికి ఫోన్‌లు చేయించి, చోళ ఇన్సూరెన్స్ నుంచి ఫోన్ చేస్తున్నామని, ఇన్సూరెన్స్ పాలసీ రెన్యువల్ పేరుతో కొద్ది మొత్తాలు తమ ఖాతాలో జమ చేయించుకున్నారు. వీరి దందాపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 7 మొబైల్ ఫోన్లు, 2 లాప్‌టాప్‌లు 6 ఏటీఎం కార్డులు, 6 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

కేన్సర్ సమ్మిట్‌కు డాక్టర్ సాయిరాం

హైదరాబాద్ సిటీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): బెంగుళూరులో ఆదివారం నిర్వహించిన కేన్సర్ సమ్మిట్-24కు సీనియర్ అంకాలజిస్టు, స్వర్ణ సాయి ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సాయిరాం హాజరయ్యారు. ఈ సమ్మిట్‌లో తల, మెడ కేన్సర్లపై సామూహిక చర్చ నిర్వహించారు. ఇందులో పలు రాష్ట్రాలకు చెందిన అంకాలజిస్టులు పాల్గొన్నారు. కేన్సర్లలో ప్రధానంగా తల, మెడకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. తల, మెడ కేన్సర్లకు సంబంధించిన ఆధునాతన చికిత్సలు, వైద్య అంశాలపై ఆయన వివరించారు.



కేన్సర్ సమ్మిట్‌లో పాల్గొన్న డాక్టర్ సాయిరాం

ముగిసిన కర్ణాటక సంగీత కళాకారుల గళార్చన

రాయదుర్గం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో కర్ణాటక సంగీత కళాకారుల గళార్చన ఆదివారం ఘనంగా ముగిసింది. ఉదయం శిల్పారామంలోని ఎత్నిక్‌హాల్‌లో 500మందికి పైగా సంగీత విద్వాంసులు కలిసి త్యాగరాజ స్వామి రచించిన ఘనరాగ పంచరత్న కృతులను, గాత్రం, వేణువు, వీణ, వయోలిన్, మృదంగం, ఘటం, మోర్సింగ్ వంటి వాద్య సహకారంతో కీర్తిస్తూ మనసులను రంజింప చేసి మరువలేని అనుభూతిని అందించారు. పంచరత్న సేవకు ముందుగా తెల్లవారుజామున సంగీత విద్యార్థులు పెద్దలు తాగ్యరాజ కీర్తనలను ఆలపిస్తూ, నగర సంకీర్తన చేస్తూ, సీతారామ లక్ష్మణ సమేత హనుమంతుల విగ్రహాలను ఊరేగించారు. పంచరత్న గోష్టిగానం జరుగుతుండగా పురోహితులు ఉత్సవ విగ్రహాలకు, త్యాగరాజ స్వామికి అభిషేకం చేశారు. అనంతరం హంపిథియేటర్‌లో గురుకుల విద్యార్థుల వయోలిన్, గాత్ర కచేరి వీనులవిందుగా జరిగింది.



కళాకారుల వయోలిన్ కచేరి

ఘనంగా కజకిస్తాన్ కాన్సులేట్ వార్షికోత్సవం

రాయదుర్గం : హైదరాబాద్‌లోని కజకిస్తాన్ కాన్సులేట్ మూడో వార్షికోత్సవాన్ని మాదాపూర్‌లోని ఐటీసీ కోహినూర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ ఈ మూడేళ్లలో తాము అనేక మైలురాళ్లు దాటామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, రిపబ్లిక్ ఆఫ్ టర్కీ కాన్సులేట్ జనరల్ హెచ్‌ఈ ఓర్హాన్ యల్మాన్ ఓకాన్, హైదరాబాద్ యూఏఈ కాన్సుల్ జనరల్ హెచ్‌ఈ ఆరీఫ్ అల్నూయి, ఏఐసీసీ కార్యదర్శి, అధికార ప్రతినిధి మధయాస్కీగౌడ్, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, చిత్ర నిర్మాత అల్లు అరవింద్, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జితేందర్ పాల్గొన్నారు.



జయేష్‌రంజన్, నిర్మాత అల్లు అరవింద్

ముగిసిన ప్రత్యంగిరా మహాయాగం

- హాజరైన మంత్రి కొండా సురేఖ

కవాడిగూడ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): కుర్తాళం శ్రీ సిద్దేశ్వర పీఠం ఆధ్వర్యంలో శ్రీ సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 21 నుంచి నిర్వహిస్తున్న కోటి ప్రత్యాంగిరా మహాయాగం ఆదివారం అత్యంత వైభవోపేతంగా పూర్ణాహుతితో ముగిసింది. చివరి రోజు మహాయాగంలో స్వామి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, స్వామి రమ్యానంద స్వామి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి మాట్లాడుతూ, కోటి ప్రత్యంగిర మహాయాగంతో సమాజంలోని అరిష్టాలు తొలగిపోయి ప్రజలకు శుభం జరుగుతుందన్నారు. దేశంలో తొలిసారిగా 25వేల కిలోల ఎండు మిరపకాయలతో ఈ యాగం చేయడం అమ్మవారి కృప అని పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కుర్తాళం శ్రీ సిద్దేశ్వర పీఠం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నగర నడిబొడ్డున ఎన్టీఆర్ స్టేడియంలో కోటి ప్రత్యాంగిర మహాయాగం చేయడం శుభపరిణామమని అన్నారు. ఈ యాగం వల్ల రాష్ట్రానికి పట్టిన అరిష్టాలు పోయి శుభాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్‌తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. చివరి రోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎన్టీఆర్ స్టేడియంలో ప్రత్యంగిరా మహాయాగం ముగింపు సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



మంత్రి కొండా సురేఖకు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీ సిద్దేశ్వరానంద భారతి